
AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్: 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 238 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 06 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## పారా ఒలంపిక్స్ లో భారత్ కు పతకాల పంట


2

## వరద సహాయక చర్యలు అద్భుతం.. చంద్రబాబుపై శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు


2

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కు వైరల్ ఫీవర్


2

వియజయవాడ **(అఖండ భూమి)**
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. కొన్ని రోజులుగా ఆయన జ్వరంతో బాధపడుతూనే విజయవాడ వరదల )పై సమీక్షలు నిర్వహించారు. (గురువారం)కూడా అస్వస్థతతోనే అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వరద తగ్గిన తర్వాత చేపట్టాల్సిన పారిశుద్ధ్య పనులు , మంచినీటి సరఫరాపై పంచాయితీరాజ్ అధికారులకు( ఆదేశాలు జారీ చేశారు. వరద తగ్గిన ప్రాంతాల్లో వెంటనే సూపర్ క్లోరినేషన్ చేయాలని, పారిశుద్ధ్య పనులను వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ మాత్రం ఆలస్యం చేసిన ప్రజలంతా తీవ్రమైన అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే

## ఏపీకి మరో ముప్పు..



### పలు జిల్లాలకు ఆరంజ్, ఎల్లో అలర్ట్ జారీ

విజయవాడ
వరదలతో ఏపీ లోని పలు జిల్లాలు విలవిలలాడిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో విజయవాడ బుడమేరు వాగు ఉప్పొంగి ఇళ్లలోకి ప్రవహించింది. దీంతో ప్రాంతాలు జల విలయంలో చిక్కుకున్నాయి. 2.76 లక్షలకు పైగా వరద ప్రభావితులయ్యారు. అయితే ప్రభుత్వం సకాలంలో స్పందించి సహాయ చర్యలు అందిస్తోంది. మరో రెండు,


2

## సీఎం చంద్రబాబుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

విజయవాడ **(అఖండ భూమి)**
గత వారం రోజుల నుంచి ఏపీలో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రహదారులు, పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఇక విజయవాడ జిల్లాలో అయితే వరదలు బీభత్సం సృష్టించాయి. ఇళ్లలోకి వరద నీరు చేరడం వల్ల ప్రజలు తీవ్ర


2

## మళ్లీ భయపెడుతున్న బుడమేరు... ఇళ్లలోకి భారీగా వరద నీరు



విజయవాడ **(అఖండ భూమి)**
విజయవాడ వాసులను బుడమేరు వాగు మళ్లీ టెన్షన్ పెడుతోంది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో మూడు రోజులుగా బుడమేర వాగు విలయతాండవం చేసింది.
దీంతో అజిత్ సింగ్ నగర్‌తో పాటు పలు కాలనీలు నీట మునిగాయి. ఇళ్లు, రోడ్లలో 4, 5 అడుగుల మేర నీరు నిలిచిపోయింది. దీంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం అప్రమత్తమై సహాయక చర్యలు అందించింది. అయితే బుడమేరు వాగు బుధవారం శాంతించడంతో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు విజయవాడ వాసులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఇంతలోనే మరోసారి బుడమేరు వాగు భయభ్రాంతులకు గురి చేసింది. ఎగువ నుంచి బుడమేరు వాగుకు వరద ఉధృతి కొనసాగడం ప్రారంభమైంది. దీంతో స్థానిక రామకృష్ణాపురంలోని ఇళ్లలోకి మళ్లీ వరదనీరు చేరుకుంటోంది. మధ్యాహ్నం నుంచి రామకృష్ణాపురంలో వరద రెండు అడుగులకు పెరిగింది. ఈ నేపథ్యంలో రామకృష్ణాపురం వాసులకు టెన్షన్ మరోసారి పెరిగింది.

## భద్రాద్రి ఎన్‌కౌంటర్

### పారిపోయిన వాళ్లనీ వదిలిపెట్టం.. – డీజీపీ



భద్రాద్రి కొత్తగూడెం**(అఖండ భూమి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై డీజీపీ జితేందర్ వివరణ ఇచ్చారు. ఉదయం 6:45 నిముషాలకు ఎన్‌కౌంటర్ జరిగిందని, కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మరణించారని తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం చనిపోయిన మావోయిస్టులను గుర్తించే పనిలో ఉన్నామని, అలాగే తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోందని, వాళ్లని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. కాగా.. ఎదురుకాల్పుల్లో ఇద్దరు పోలీసులకు బుల్లెట్ గాయాలయ్యాయని, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని డీజీపీ వివరించారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు

### ఆ వీడియోలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపుతాం: ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా సంచలన వ్యాఖ్యలు


2

సత్యవేడు**(అఖండ భూమి)**
సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం రాసలీలల వీడియో రాష్ట్రంలో వైరల్ అయిన విషయం తెలిసిందే. తనను ఎమ్మెల్యే ఆదిమూలం లైంగికంగా వేధించారని బాధితురాలు ఆరోపించడంతో ఆయనపై తెలుగు దేశం పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేసింది. అయితే ఎమ్మెల్యే సస్పెన్షన్‌పై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిమూలంకు సంబంధించిన వీడియో వైరల్

## తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ అరెస్ట్..

2

### తీవ్రంగా ఖండించిన కేటీఆర్

తెలంగాణ**(అఖండ భూమి)**
ప్రజాపాలన అంటేప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కటమేనా అని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ దిలీప్ అరెస్ట్‌ను ఆయన ఖండించారు. కొంతకాలంగా ప్రభుత్వ అసమర్థ చేతగానితనాన్ని దిలీప్ ప్రశ్నించటాన్ని రేవంత్ సర్కార్ తట్టుకోలేకపోతోందన్నారు. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే హైకోర్టు చీవాట్లు పెట్టిన బుద్ధి రాలేదన్నారు. ఎలాగైనా గొంతునొక్కాలన్న ఉద్దేశంతో మరోసారి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారన్నారు. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో కూడా

## సీఎం సహాయ నిధికి.. ఎస్‌బీఐ ఉద్యోగుల భారీ విరాళం!




హైదరాబాద్ **(అఖండ భూమి)**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు.. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నివాసంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎస్బీఐ సీజీఎం రాజేష్ కుమార్, డీజీఎం జితేందర్ శర్మ, ఏజీఎం దుర్గా ప్రసాద్, తనూజ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలలో సంభవించిన అకస్మాత్తు వరదల నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎస్బీఐ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం రూ.5 కోట్లను సీఎం సహాయనిధికి విరాళంగా అందించారు. రూ.5 కోట్ల చెక్కును ఎస్బీఐ సీజీఎం రాజేష్ కుమార్.. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి లకు స్వయంగా అందజేశారు. కాగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎంతో మంది నిరాశ్రయులైన సంగతి తెల్సిందే. వీరికి అండగా నిలవడానికి వివిధ సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, ఇంకా ఎంతో మంది దాతలు విరాళాలను అందిస్తూ బాధితులకు తోడుగా నిలుస్తున్నారు. ఆపద సమయంలో వరద బాధితులకు తోడుగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీకి మరో ముప్పు..

మూడు రోజుల్లో విజయవాడలో సాధారణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది. అయితే ఏపీకి మరోసారి ప్రమాదం పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న రెండు రోజుల్లో ఉత్తరం వైపు కదులుతుందని ఐఎండీ అంచనా వేసింది. దీంతో ఏపీలోని పార్వతీపురం మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కోనసీమ, ఎన్టీఆర్, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, పల్నాడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరించింది.

## పారా ఒలంపిక్స్ లో భారత్ కు పతకాల పంట

జూడోలో కపిల్ పర్మార్ సాధించిన కాంస్య పతకంతో కలిపి 25 పతకాలు

భారత్

పారా ఒలంపిక్స్ లో భారత్ కు పతకాల పంట పండుతోంది. తాజాగా జూడోలో కపిల్ పర్మార్ సాధించిన కాంస్య పతకంతో కలిపి మొత్తం 25 పతకాలు సాధించారు మన క్రీడాకారులు.

కాగా జూడోలో భారత్ కు ఇది తొలి పతకం కావడం విశేషం. భారత్ ఇప్పటి వరకు 5 గోల్డ్, 9 సిల్వర్, 11 బ్రాంజ్ మొత్తం 25 పతకాలతో.. పట్టికలో 14వ స్థానంలో నిలిచింది. పారా ఒలంపిక్స్ లో మన దేశపు క్రీడాకారులు రికార్డ్ లెవల్లో పతకాలు సాధించడం పట్ల దేశ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వరద సహాయక చర్యలు అద్భుతం.. చంద్రబాబుపై శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు

విజయవాడ(**అఖండ భూమి**)

విజయవాడలోవరద బాధితులకు అందిన సహాయ చర్యలపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు టీమ్ అద్భుతంగా పని చేసిందని ఆయన ప్రశంసలు కురిపించారు. విజయవాడ వరద ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ఒక్కసారిగా వచ్చిన వరదలతో విజయవాడ అతలాకుతలమైందన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు చంద్రబాబు కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ఎన్టీఆర్ఎఫ్, ఎయిర్ ఫోర్స్ బృందాలను పంపి కేంద్రం అండగా నిలిచిందని చెప్పారు. ప్రభుత్వం అప్రమత్తత, కృషితోనే ప్రాణ నష్టం తగ్గిందన్నారు. బుడమేరు పొంగడానికి అక్రమ మైనింగ్ కూడా ఓ కారణమని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వరదల దెబ్బకు లక్షకు పైగా హెక్టార్లలో పంట, 2 లక్షల మంది రైతులకు నష్టం జరిగిందన్నారు. వ్యాపారులు, సామాన్యులు సైతం చాలా నష్టపోయారని చెప్పారు. ప్రధాని మోడీ ఆదేశాలతో తాను ఏపీకి వచ్చానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను జగన్ ప్రభుత్వం అమల చేయలేదని గుర్తు చేశారు. చంద్రబాబు సర్కార్ అమలు చేస్తోందని శివరాజ్ చౌహాన్ తెలిపారు

## ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు

అయ్యిందని, ప్రజల్లో చెడు అభిప్రాయం కలగకూడదని ఎమ్మెల్యేను సస్పెండ్ చేశామని చెప్పారు. అంతేకాదు ఆ వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపుతామని తెలిపారు. నివేదిక తర్వాత చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరు తప్పు చేసినా కఠిన శిక్ష తప్పదని పల్లా శ్రీనివాస్ హెచ్చరించారు.

## తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ అరెస్ట్..

చెప్పకుండా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చనుకుంటే అది భ్రమే అవుతుందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్బందాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత పుట్టుకొస్తారన్నారు. అక్రమంగా దిలీప్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు వెంటనే ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 9 నెలలుగా తెలంగాణలో వాక్ స్వాతంత్రం లేదని, నిరంకుశ పాలన సాగుతోందని కేటీఆర్ మండిపడ్డారు.

## సీఎం చంద్రబాబుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు వరద బాధితులను ఆదుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చినా సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సహాయక చర్యలు పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే..భారీ వర్షాల కారణంగా పొంగిన వరదలు ఇంకా విజయవాడను వదలడం లేదు. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ బుడమేరు వరద ప్రవహిస్తోంది. దీంతో సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సహాయక కార్యక్రమాలను సీఎం స్వయంగా పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగానే సీఎం చంద్రబాబు ముధరా నగర్ రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళ్తున్నారు. ఈక్రమంలో ట్రాక్‌పై నుంచి ట్రైన్ వస్తున్న క్రమంలో భద్రతా సిబ్బంది గమనించి ట్రైన్ వస్తుందని సీఎం చంద్రబాబుకు చెప్పారు. ఈ విషయాన్ని గమనించిన కార్యకర్తలు వెంటనే లైన్‌మెన్‌ను అలర్ట్ చేశారు. అతను ట్రైన్‌కు ఎర్రజెండా ఊపడంతో ట్రైన్ నెమ్మది అయ్యింది. ఈ క్రమంలో సీఎం చంద్రబాబును సెక్యూరిటీ చుట్టుముట్టారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుబాబు కూడా చంద్రబాబు వెన్నంటి ఉన్నారు. ట్రైన్ సరిగ్గా మూడు అడుగుల దూరంలో ఆగిపోయింది. దీంతో భద్రత సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కు వైరల్ ఫీవర్

వరదలతో ఇబ్బందిపడుతున్న ప్రజలు మళ్లీ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడకుండా చూడాలని కోరారు. ఏలేరు రిజర్వాయర్ వరదపై అధికారులను ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం ఆయనకు ఫీవర్ ఇంకా ఎక్కువ కావడంతో విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.

## వరదలపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవు..ఏపీ పోలీసు శాఖ




విజయవాడ

ఏపీలో వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమైయ్యాయి.

పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. రహదారుల పై వరద నీరు చేరుకోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విజయవాడలో బుడమేరు ఉప్పొంగడంతో ఇళ్లలోకి వరద(%ఖీశ్రీశీీస%) నీరు చేరి ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇళ్లల్లోకి వచ్చిన వరద నీటితో బురద పేరుకుపోయింది. ముంపునకు గురైన ప్రాంతాల్లో ఇళ్లను శుభ్రం చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు.

ఈ క్రమంలో సోషల్ మీడియాలో వరదల క్లీనింగ్ పై దుష్ప్రచారం జరుగుతోందంటూ తాజాగా ఏపీ పోలీస్ శాఖ పేర్కొంది. 'విజయవాడలో నీట మునిగిన కాలనీలను శుభ్రం చేయడానికి వచ్చిన వాళ్లను కులం అడిగి చేయడం ఏంట్రా బాబు' అంటూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు ఏపీ పోలీస్ శాఖ తీవ్రంగా ఖండించింది. విపత్తు సమయంలో తప్పుడు వార్తలు ప్రచారం చేయడం తీవ్ర నేరంగా పరిగణిస్తామని హెచ్చరించింది. కులాల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యవహరిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని స్పష్టం చేసింది. వరద బీభత్సంతో లక్షలాది మంది ప్రజలు బాధలు పడుతున్న వేళ ఇలాంటి ప్రచారం క్షమించరానిదని పోలీస్ శాఖ వెల్లడించింది.

## వరద బాధితులకు మీవంతు సాయం చేయాలనుకుంటున్నారా..? అయితే ఇలా చేయండి

విజయవాడ




వరద భీభత్సం వల్ల తెలుగు రాష్ట్రాలు అతలాకుతలం అవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు సాయం చేయాలనుకునే వారు విరాళాలు పంపించేందుకు ఏపీ ప్రభుత్వం బ్యాంకు ఖాతాల వివరాలు విడుదల చేసింది.

ఇప్పటికే వరద బాధితులను ఆదుకునేందుకు అనేకమంది తమ వంతుగా విరాళాలు అందించి గొప్ప మనసు చాటుకుంటున్నారు. ఒకవేళ మీరు కూడా బాధితుల సహాయం కోసం విరాళాలు ఇవ్వాలని భావిస్తే ఈ క్రింది 4 విధానాల్లో మీ వంతు సహాయం చేయొచ్చు.

తొలి విధానం:

సీఎంఆర్ఎఫ్, సీఎం రిలీఫ్ ఫండ్‌ల ఖాతాలకు నేరుగా విరాళాలు జమ చేయవచ్చు. దాని కోసం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా..

అకౌంట్ హోల్డర్: సీఎంఆర్ఎఫ్

అకౌంట్ నంబర్: 38588079208

బ్రాంచ్: ఏపీ సచివాలయం, వెలగపూడి

ఐఎఫ్ఎస్‌సీ కోడ్: ఎస్‌బీఐఎన్0018884

(లేదా)

అకౌంట్ హోల్డర్: సీఎం రిలీఫ్ ఫండ్

అకౌంట్ నంబర్: 110310100029039

బ్రాంచ్: ఏపీ సచివాలయం, వెలగపూడి

ఐఎఫ్ఎస్‌సీ కోడ్: యూబీఐఎన్0830798 లకు నగదు పంపవచ్చు.

రెండో విధానం:

ఒకవేళ ఎవరైనా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద విరాళాలు చెల్లించాలని అనుకుంటే..

అకౌంట్ హోల్డర్: ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్

అకౌంట్ నంబర్: 00000036897128069

బ్రాంచ్: ఎంజీ రోడ్డు, విజయవాడ

ఐఎఫ్ఎస్‌సీ కోడ్: ఎస్‌బీఐఎన్0016857

వివరాలతో నగదు డిపాజిట్ చేయవచ్చు.

మూడో విధానం:

చెక్ రూపంలో ఇవ్వాలనుకునే వారు "చీఫ్ మినిస్టర్స్ రిలీఫ్ ఫండ్ ఆంధ్రప్రదేశ్" పేరిట చెల్లించాలి

నాలుగో విధానం:

ఒకవేళ ఎవరైనా యూపీఐ ద్వారా విరాళం ఇవ్వాలనుకుంటే యూపీఐ ఐడీ: 68893701ఏ%ubin, apcmrelief@andb% లకు విరాళం ఇవ్వాలనుకుంటున్న నగదును పంపవచ్చు.

## విజయవాడ పై బుడమేరు పంజా..

### జగన్ మొసలి కన్నీరు కార్చడానికి వచ్చాడన్న టీడీపీ నేత

విజయవాడ

ఏపీలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా విజయవాడ జిల్లాను వరదలు ముంచెత్తాయి. ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం కావడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంకా పలు ప్రాంతాల్లో వరద తీవ్రత కొనసాగుతుండటంతో వరద బాధితులకు సీఎం ఆదేశాల మేరకు ఆహార సరఫరా కొనసాగుతోంది. అయితే విజయవాడను బుడమేరు వరద నీరు ముంచెత్తడం పై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు నాశనం అయ్యాయని ఆరోపించారు. బుడమేరు డైవర్షన్ కాలువ నుంచి 37,555 క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని కృష్ణా నదికి తరలించడానికి రూ.464 కోట్లతో సీఎం చంద్రబాబు టెండర్లు పిలిపించారని, పనులు మొదలు పెట్టారని, దాదాపు రూ.150 కోట్ల వరకు ఖర్చు పెట్టారని దేవినేని ఉమా వెల్లడించారు. కానీ వైసీపీ పాలనలో పనులు నిలుపుదల చేసి నేడు వరదలకు కారణమయ్యారని ఫైరయ్యారు. ఈ దుర్మార్గానికి కారణం వైఎస్ జగన్ కాదా? అంటూ నిలదీశారు. చంద్రబాబు పాలనలో ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు ఖర్చు పెడితే, జగన్ పాలనలో రూ.32 వేల కోట్లు ఖర్చు పెట్టారు. బుడమేరు కాలువ పనులను ఎందుకు నిలుపుదల చేశావ్? అని ప్రశ్నించారు. ఇవాళ ఈ లక్షలాది మంది వరద బాధితులకు సమాధానం చెప్పు అని డిమాండ్ చేశారు. ఇప్పుడేమో వరద బాధితుల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని తెలిపారు. బుడమేరు ముంపు బాధితులకు సాయం చేయడానికి ముఖ్యమంత్రి సహా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు రంగంలోకి దిగారని ఉమా పేర్కొన్నారు.

## తరాలు మారినా... మారని ఆదివాసీల తలరాతలు..

### శవాలుతో డోలి మోతలు తో అవస్థలు:

### సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి





విశాఖపట్నం కేజీహెచ్ **(అఖండ భూమి)**

మండలంలో, బూదరాళ్ళ పంచాయితీ, గొర్రెలమెట్ట గ్రామానికి చెందిన గిరిజనుడు సీదరి మల్లేశ్వరరావు (45) విశాఖపట్నం కేజీహెచ్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో అర్జున్ రెడ్డిస్పందించి మృతదేహాన్ని తరలించేందుకు జిల్లా కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో, డిఎం అండ్ హెచ్ ఒ, విశాఖపట్నం కేజీహెచ్ ఎస్టీ సెల్ వైద్యాధికారు లకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కోరినట్లు అర్జున్ రెడ్డి తెలిపారు. అంబులెన్స్ ఏర్పాటు చేయగా.. రహదారి అధ్వాన్నంగా తయారవడంతో మార్గమధ్యంలో మృతదేహాన్ని వదిలి వెళ్ళిందని పేర్కొన్నారు. దీంతో గ్రామస్థులు సుమారు 6 కిలోమీటర్ల దూరం లో ఉన్న గొర్రెలమెట్ట గ్రామానికి తరలించినట్లు అర్జున్ రెడ్డి తెలిపారు. తరాలు మారినా.. ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఆదివాసీల తలరాతలు ఉన్నాయని, నిత్యం శవాలను డోలి మోతలు మోయాల్సి వస్తుందని అన్నారు. ఇటువంటి సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంత ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని అర్జున్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కడుపు నింపుతున్న పిచ్చికట్టె

# పిచ్చికర్రే పేదల కుటుంబాలకు ఆసరా



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

ఉపాధి పనుల ఊసేలేదు. వ్యవసాయ పనులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీంతో కూలీలకు పిచ్చి కట్టెలే ఆధారంగా నిలుస్తున్నాయి. వాగుల్లో, వంకల్లో, పొలాల గట్లకు ఉన్న పిచ్చి కర్రను కొట్టి విక్రయిస్తున్నారు. క్వింటా పిచ్చికర్ర రూ.270లు పలుకుతోంది. దీంతో భార్యా భర్త ఇద్దరు రోజుకు ఐదు క్వింటాళ్ళ వరకు పిచ్చికర్రను కొడుతున్నారు. కొట్టిన కర్రను చెదిగి, ముక్కలు చేసి రిక్షాపై తెచ్చుకొని యర్రగొండపాలెంలోని మార్కాపురం రోడ్లో గల వేబ్రిడ్జి పక్కన విక్రయిస్తున్నారు. దీంతో జతమీద రోజుకు రూ. 1350దాకా సంపాదిస్తున్నారు. లాభదాయకంగా ఉండడంతో వందలాది మంది కూలీలు పిచ్చికర్ర బాట పడుతున్నారు. ఈ క్రమంలో రోజుకు యర్రగొండపాలెం నుంచే ఐదు లారీల కట్టె గుంటూరు జిల్లా పేరేచర్ల థర్మల్ పవర్ ప్లాంట్ కు తరలుతోంది.

యర్రగొండపాలెం కేంద్రంగా..

చుట్టు ప్రక్కల గ్రామాల నుండి తెచ్చిన పిచ్చికర్రను యర్రగొండపాలెం కేంద్రంగా కొందరు వ్యాపారస్తులు టన్ను రూ.2700లకు కొనుగోలు చేస్తున్నారు. ఆ తర్వాత 20 టన్నులు సామార్థ్యం కలిగిన లారీలో పిచ్చికర్రను బేర్చినందుకు రూ.5 వేలు చెల్లిస్తున్నారు. లారీ బాడుగ టన్నుకు రూ. 500లు చొప్పున రూ.10 వేలు చెల్లిస్తున్నారు. ఇలా సేకరించిన కర్రను గుంటూరు జిల్లా పేరేచర్లకు తరలించి విక్రయించుకుంటున్నారు.

కూలీలకు ఆసరాగా...

వాగులు, వంకల్లో పిచ్చికర్రను కొట్టుకొని తెచ్చుకున్నా అడవిలో కొట్టి కర్ర తెస్తున్నారంటూ ఫారెస్టోళ్ళు ఇబ్బంది. పెడుతున్నట్లు పిచ్చికర్ర కూలీలు వాపోతున్నారు. ఫారెస్టోళ్ళు రూ.50లు కూడా వసూలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా కర్ర కొట్టి ముళ్ళు గుచ్చుకొని ఇబ్బంది పడి కర్రను విక్రయించేందుకు తీసుకువెళ్తుంటే దారిలో అడ్డగించి మామూళ్ళు వసూలు చేస్తున్నట్లు కూలీలు వాపోతున్నారు.

కూలీలకు ఉపాధి..

కరువు కాలంలో పిచ్చికర్రను సేకరిస్తూ కూలీలకు ఉపాధి కల్పిస్తున్నట్లు పిచ్చికర్ర వ్యాపారి వెంకటేశ్వర్లు తెలిపారు. కూలీల నుండి సేకరించి గుంటూరు తరలించి కర్రను విక్రయిస్తే డిమాండ్ను బట్టి లోడుకు రూ.8 వేల నుంచి రూ. 15 వేల దాకా మిగులుతుందని చెప్పారు. అయితే కర్రను తరలించేటప్పుడు గ్రామ రెవెన్యూ అధికారి పర్మిషన్ ఉన్నా పల్నాడు జిల్లా సంతమాగులూరు అడ్డరోడ్డు దగ్గర ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెడుతున్నట్లు వాపోయారు. లోడుకు రూ.1000 నుంచి రూ.3 వేల దాక వసూలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఒక్కోసారి లోదు కర్ర విక్రయించినా లాభం రాకపోగా నష్టం వస్తుందని తెలిపారు.

## విజయవాడ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

## ముస్లిం యూత్ సొసైటీ

### మానవతా దృక్పథంతో మీకు తోచిన సహాయం అందించగలరని మనవి.



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

ఇటీవల కాలంలో విజయవాడ ను వరదనీరు ముంచేసిన సంఘటన మనందరికీ తెలిసిన విషయమే అక్కడ నివసిస్తున్న ప్రజలకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రప్రభుత్వ సహకారం తోపాటు స్వచ్ఛంద సంస్థలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి సహాయనిధి కి సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వరద బాధితుల విరాళ సేకరణలో మానవతా దృక్పథంతో మీకు తోచిన సహాయం అందించగలరని మనవి. ఫోన్ పే నెంబర్ 8897919969 గూగుల్ పే నెంబర్ 8919674333 విజయవాడ వరద బాధితులకు సాయం అందించిన తోట మహేష్ నాయుడు , రమేష్ , మెడికల్ షాపు యజమానులు, ముస్లిం సోదరులు, ముస్లీం పెద్దలు ,రాంబాబు మరియు శ్రీ రాములు కి, ఇతర వ్యాపారస్తులుకు. వరద బాధితులకు సాయం అందించిన వాళ్ళ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవాడ వరదబాధితులకు ఆలమూరు బట్టీ యూనియన్ యజమానులు ఎమ్మెల్యే బండారు సమక్షంలో రూ.1.06 లక్షల విలువైన పాల ప్యాకెట్స్,మంచినీరు బాటిల్స్ అందజేత.



ఆలమూరు**(అఖండ భూమి)**

కనివిని ఎరుగని రీతిలో,మునుపెన్నడు లేని వరద బీభిత్సంతో విజయవాడ నగరం అతలకుతలమైనది.ఈ విపత్కర పరిస్థితులతో నగర వాసులు దిక్కుతోచని స్థితిలో ఉండటం చూసి చలించి పెద్ద మనసుతో ఆలమూరు బట్టీ యూనియన్ యజమానులు సుమారు రూ.1,06,500 /లు విలువచేసె 2000పాల ప్యాకెట్స్,1000 వాటర్ బాటిల్స్ ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారికి గురువారం రావులపాలెం టిడిపి ఆఫీసులో అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం అని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండె ఆలమూరు బట్టీ యూనియన్ యజమానులను ఎమ్మెల్యే అభినందించారు. అలాగే యూనియన్ ప్రెసిడెంట్ డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో మా యూనియన్ ముందుంటాదని, ఇలాంటి విపత్కర పరిస్థితులలో విజయవాడ వరద బాధితులకు సాయం చెయ్యడం తృప్తిగా ఉందని, ఎవరికి ఏ ఆపద వచ్చినా మా వంతు సాయం అందించడానికి ముందుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బట్టీ యూనియన్ నాయకులు రామానుజుల శేషగిరిరావు, ఈదల నల్లబాబు, తాడి శ్రీనివాసరెడ్డి(బట్టి శ్రీను), గొలుగూరి జగన్నాధరెడ్డి, తమలంపూడి కృష్ణారెడ్డి, గొలుగూరి వెంకటరెడ్డి, జాస్తి చిన్ని, చీపురుపల్లి గణేష్, చల్లా సుధీర్, నల్లా వెంకన్న, నల్లా సత్తిబాబు, పామర్తి శ్రీను, నల్లా బ్రహ్మాజీ, నెక్కంటి ఆనంద్. ఈ మధ్యనే ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి రూ.75 వేలతో సిసి కెమెరాలు, ఫ్యాన్లు ఏర్పాటు చేయడం జరిగింది. సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆలమూరు బట్టీ యూనియన్ యజమానులు అందరికి ఆదర్శమని పలువురు వీరిని అభినందించారు.

## ముంపు ప్రాంతంలో వరద బాధితులకు ఆహారం,నీరు అందిస్తున్న ఎరిక్షన్ బాబు

### ముంపు ప్రాంతంలో సహాయక చర్యలలో నిమగ్నమైన ఎరిక్షన్ బాబు , వారి టీం





యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

వరద ముంపుతో వరదల్లో చిక్కుకున్న విజయవాడ నగరంలోని 43వ డివిజన్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆహారం, నీరు మరియు సహాయక చర్యలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , గుంటూరు పశ్చిమ మహిళా ప్రధాన కార్యదర్శి గంటా మౌలిక మరియు ఎరిక్షన్ బాబు టీం.

## రేవళ్లు లో పొలంబడి-జీవామృతం తయారీ పై అవగాహన

### వ్యవసాయ అధికారిని బి ఉమాదేవి



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

రావళ్ళు గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో వ్యవసాయ రైతాంగానికి జీవామృతం తయారుచేయడం వాటి ఆవశ్యకత వివరించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని బి ఉమాదేవి తెలిపారు . ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తూ 200 లీటర్ల నీటిలో పది లీటర్ల నాటు ఆవు మూత్రం 10 కేజీల పేడ రెండు కేజీల బెల్లం రెండు కేజీల శెనగపిండి కొద్దిగా పుట్టమన్ను కలిపి ఒక డ్రమ్ములో వేసి ఉంచాలన్నారు వీటిని ప్రతిరోజు ఉదయం సాయంత్రం సవ్య మరియు అపసవ్య దిశలో తిప్పాలని తెలిపారు ఆ విధానంలో చేసిన జీవామృతం ఏడు రోజులు నుండి పది రోజులు లోపు వాడుకోవాలని అన్నారు ఈ జీవామృతం మొక్కలకు ఎంతగానో ఉపయోగపడే కాకుండా జీవన పద్ధతిలో పురుగులు నాశనం చేయవచ్చు దీనిని విత్తన శుద్ధికి లేదా పిచికారి కి గాని ఉపయోగించుకోవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో పసుపు రంగు అట్టలను కూడా పొలాల్లో అమర్చడం జరిగిందని దీని ద్వారా రసం పీల్చే పురుగులు అన్నింటిని అరికట్టవచ్చుననిఅమె సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జలుమూరు వెంకటలక్ష్మి గ్రామ వ్యవసాయ అధికారులు రూప ఉష సతీష్ ఎస్ టి ఓ ఆర్గనైజర్ రవికుమార్ రైతులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ఏనిబేరా అనూష, రమేష్



యర్రగొండపాలెం **(అఖండ భూమి)**

విద్యను నేర్పి విజ్ఞానం, వివేకం నింపి నాగరికత నేర్పించి, మన జీవితాలకు అర్థం తెలిపి, మనకు విలువలను పెంచి. మన జీవితంలో వెలుగులు నింపేవారే గురువు.

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా దూపాడు గ్రామ పంచాయత్ తరుపున ఉపాధ్యాయుల దినోత్సవం శుభాకాంక్షలు %ో% ఎనిబెర అనూష సర్పంచ్.దూపాడు గ్రామ పంచాయత్

## యానం డ్రీమ్స్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన డ్రీమ్స్ స్కూల్ చైర్మన్ శేరు వెంకటరమణ.






యానం**(అఖండ భూమి)**

యానం డ్రీమ్స్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన డ్రీం-స్కూల్ చైర్మన్ శేరు వెంకటరమణ ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ

ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే రుషిజీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఆయనే మనందరికీ విద్యా-బుద్ధులు నేర్పే గురువు అని విద్యార్థి మనసులో వాస్తవాలను బలవంతంగా ఉంచేందుకు ప్రయత్నించేవాడు ఉపాధ్యాయుడు కాదని రేపటి సవాళ్లను ఎదుర్కొనేటట్టు విద్యార్థులను తయారుచేసేవారే నిజమైన ఉపాధ్యాయుడని అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే,గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు అని, ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అని అందుకే పెద్దలు మాతృదేవో భవ పితృదేవో భవ ఆచార్య దేవోభవ అన్నారని ఈ సందర్భంగా డ్రీమ్స్ స్కూల్ చైర్మన్ శేరు వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ శేరు వర్మ , ప్రిన్సిపాల్ జెస్సిని మాథ్యూ , ఉపాధ్యాయుని- ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెముడులంక శ్రీ సత్యా విద్యా నికేతన్ లో అత్యంత వైభవంగా గురుపూజోత్సవ వేడుక.



ఆలమూరు **(అఖండ భూమి)** డాక్టర్ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలమూరు మండలం చెముడులంక శ్రీ సత్యా విద్యా నికేతన్ లో గురువారం గురుపూజోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ విజయకుమార్ సమాజంలో ఆది గురువులు తల్లిదండ్రులని తెలియజేస్తూ ముందుగా వారి తల్లిదండ్రులకు సత్కార్యాన్ని అందించారు. తదుపరి ఉపాధ్యాయ బృందం అంతటినీ కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు జి జె పుత్రకుమార్, ప్రిన్సిపాల్ ప్రమోద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎం పి పి స్కూల్ లో గురుపూజోత్సవం

పుల్లలచెరువు**(అఖండ భూమి)** మండలం ఐటీ వరం గ్రామ ఎం పి పి స్కూల్ లో గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ వరం ఎంపీటీసీ , తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి పోట్ల గోవిందు మరియు టీడీపీ నాయకులు, కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు సన్మానించిన గౌరవించారు...



# పిడుగు పడి గేదె మృతి.....



ఎస్ రాయవరం**(అఖండ భూమి)** మండలంలో జేవీ పాలెం గ్రామంలో గురువారం రోజు కురిసిన వర్షాలు కారణంగా పిడుగు పడి 70 వేల రూపాయల గేద మృతి చెందింది. శ్రీపాదుల అప్పారావు అనే రైతు గేదె మృతి పట్ల కన్నీరు మున్నేరుగా విలపించారు. ఈ విషయం తెలుసుకున్న వజ్రపు శంకరరావు సంఘటన స్థలానికి వెళ్లి నష్టపరి హారం ఇప్పిస్తామని మాటిచ్చారు.

# ఎంపీడీవో పదవి విరమణ ఘన సత్కారం.....

ఎస్ రాయవరం**(అఖండ భూమి)**



మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ పదవి విరమణ చేసిన ఎం రామచంద్రమూర్తి ఘనంగా సత్కరించారు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన సన్మానిస్తూ ఉద్యోగ సేవలను పలువురు మాట్లాడి కొనియాడారు దీని దగ్గర మేము ఉద్యోగ నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను కష్టాలను దాటుకుని మాకు తెలిసిన తెలియకపోయినా వర్క్ విషయంలో మాకు ఎంతో క్షుణ్ణంగా చేసే విధానాన్ని మాకు నేర్పి ఉన్నత అధికారుల దగ్గర ఎన్నడు మాట పడకుండా తీర్చిదిద్దిన గొప్ప ఘనత అయిన అధికారి రామచంద్ర మూర్తి ప్రతి ఒక్కరూ నేను గురించి చెప్పాలంటే చాలా ఉంటుందంటూ ఇలాంటి మహానుభావులు దగ్గర మేము ఉద్యోగ నిర్వహణ చేయడం మాకు ఎంతో సంతోషకరమైన పేర్కొన్నారు. ఉద్యోగ సమయంలో మంచి గుర్తింపు లభించడం ఎంతో ఆనందంగా ఉంటే అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే విజయ్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా కొత్తపల్లి ఎంపీడీవో వెంకటనారాయణ, మండల పరిషత్ ఏవో రమణ రాజు, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ఏపీవో సత్యవతి కంప్యూటర్ ఆపరేటర్లు ఈసీ.టి.ఎ లు.ఎఫ్ ఏ.లు మరియు ఇతర సిబ్బంది టిడిపి మండల అధ్యక్షుడు అమ్మలగంటి అబద్దం. అల్లు నరసింహామూర్తి. వజ్రపు శంకరరావు, వైసిపి సీనియర్ నాయకులు పోలిశెట్టి ప్రదేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవం....




బేతంచర్ల **(అఖండ భూమి)** బేతంచర్ల పట్టణ మరియు మండల పరిధిలోని గ్రామాలలో గల విద్యాసంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవం ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో ఎంతో వైభవంగా జరుపుకున్నారు. అందులో భాగంగా ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో గల శ్రీ వాసు విద్యానికేతన్ పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కరస్పాండెంట్ డి లక్ష్మీదేవి మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. హుస్సేనయ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క విశిష్టతను గురించి సర్వేపల్లి రాధాకృష్ణన్ తమిళనాడులోని తిరుత్తుని అనేటువంటి గ్రామంలో వీరస్వామి, సీతమ్మ అనే దంపతులకు 1888 సెప్టెంబర్ 5వ తారీఖున జన్మించాడని, ఆయన బాల్యం నుండే పట్టుదల, కృషి, క్రమశిక్షణతో, చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా కొలువు పొంది, ఉత్తమ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకొని తను ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదగడం వలన ఆయన ప్రజాసేవకు అంకితమైపోయారని అందువలన అప్పటినుండి సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతీ పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నారని కనుక విద్యార్థినీ విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. పరమేష్, ఎస్ .మౌలాలి, వి .మాధవి, డి. లీలావతి, కే. అనిత, వీ.రూతమ్మ, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎం జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం ఏర్పాటు

## పంచాయతీ కార్యదర్శి ఆర్ పి నాయుడు



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)** అణగారిన వర్గాల జీవనోపాధిని పెంపొందించేందుకు మౌలిక సదుపాయాల కల్పించే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం జన్ మన్ (ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ పథకం) రెండవ విడత ప్రారంభించారని పంచాయతీ కార్యదర్శి ఆర్పి నాయుడు సచివాలయ కార్యదర్శి సొర్ల వెంకటేశ్వరరావు అన్నారు గురువారం మండలంలో కొమ్మిక పంచాయతీ కొత్త బోర్రంపేట ఆదివాసి గ్రామంలో పీఎం జాన్ మన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆర్ పి నాయుడు మాట్లాడుతూ అన్నగారికి వర్గాల జీవనోపాధిని పెంపొందించేందుకు మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తొమ్మిది మంత్రిత్వ శాఖలు 11 ప్రాథమిక సౌకర్యాలు సమన్వయంతో 24 వేల కోట్ల రూపాయలు వెచ్చించినట్లు ఆయన తెలిపారు ఈ సౌకర్యాలను ఆదివాసీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దర్శి సతీష్ మహిళా పోలీస్ కన్యాకుమారి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకట్ సచివాలయ గ్రామ సర్వే వంతల నాగేష్ వంతల సతీష్ తదితరులు పాల్గొన్నారు


# ఉత్తమ ఉపాధ్యాయుడిగా డౌనురు ఆశ్రమ పాఠశాల హెచ్ఎం

### జిల్లా కలెక్టర్ చే ప్రశంసాపత్రం అందుకున్న హెచ్ఎం ప్రభుదాసు సర్పంచ్, ఎంపీటీసీ, ఏటీడబ్ల్యూ ,ఎంఈఓ అభినందనలు



కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)** డౌనురు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు ప్రభుదాసు గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం తో సర్పంచ్ పోట్టిక భవాని, ఎంపీటీసీ బిడిచిన అప్పారావులు అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రభుదాసు చేరిన తర్వాతే ఉన్నత పాఠశాలగా మార్పు జరిగిందని అలాగే కృషి ఫలితంగానే ప్రతి సంవత్సరం వరుసగా ఐదుసార్లు 10వ తరగతి పరీక్షల్లో శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు అలాగే కొద్ది కాలంలోనే ఈ పాఠశాల నుండి అనేకమంది విద్యార్థులు ఉన్నత చదువులు అయినా డాక్టర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరి పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చే విధంగా కృషి చేశారన్నారు ఈ అవార్డు రావడం పట్ల ఏ టి డబ్ల్యూ క్రాంతి కుమార్ ఎంఈఓ రాంబాబు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులను తదితరులు అభినందించారు

# కోలాట గ్రూపుకి చీరలు పంపిణీ....



ఎస్ రాయవరం **(అఖండ భూమి)** నేడు పోలవరం యాత పేటలో వినాయక నవరాత్రుల్లో కోలాటం మహిళలకు ఎలక్షన్ ముందు వాగ్దానం చేసిన ప్రకారం ఇప్పుడు గురువారం నాడు 30 చీరలో పంపిణీ చేయడం జరిగింది. మీ చీరలు కి నా సొంత డబ్బుతో వీరికి బహుమతిగా ఇవ్వడం జరిగిందని టి డి.పీ నాయకులు కోడ లావరాజు, అన్నారు మరియు గ్రామ పెద్దలు జగ్గారావు, అప్పలరాజు, నూకరాజు, పాల్గొన్నారు

# అంగరంగ వేభావంగా టీచర్స్ డే వేడుకలు



యర్రగొండపాలెం **(అఖండ భూమి)** యర్రగొండపాలెం శ్రీ గౌతమి హై స్కూల్ నందు చైర్మన్ కె గుండారెడ్డి మరియు ప్రిన్సిపాల్ పి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు అంగరంగ వేభావంగా జరిగాయి. విద్యార్థి విద్యార్థుల లో అట పాట తో డాన్స్ తో అలాగే టీచర్స్ డే గురించి హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు సర్వేపల్లి రాధాకృష్ణ గురించి పలు సూచనలు ఇచ్చి ప్రతి సంవత్సరం ఇలాటి మరి ఎనో వేడుకలు జరుపుకోవాలిని అన్ని మురిపించారు. ఈ కార్యక్రమం లో శ్రీ గౌతమి హై స్కూల్ ప్రిన్సిపాల్ పి శ్రీనివాస్ రావు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ జి. త్రిపురారెడ్డి డిగ్రీ ప్రిన్సిపాల్ ఎస్.రవిబాబు మరియు టీచింగ్ స్టాఫ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు

# 11 గ్రామాల ముస్లింల సమావేశం....



ఎస్ రాయవరం **(అఖండ భూమి)** మండలంలో పెద్ద గుమ్ములూరు పంచాయతీ శివారు సీతారాంపురం గ్రామంలో బుధవారం 11 గ్రామాలకు సంబంధించిన ముస్లిం సోదరులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజర్ల నవీన్ రాజ్ హాజరయ్యారు. ఈ సమావేశం ఎం ఏ రజక్ అడ్వకేట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ముఖ్యంగా రాబోయే రోజుల్లో మన ముస్లిం గ్రామాలు ఏ విధంగా అభివృద్ధి చెందాలన్న దానిపై పలువురు చర్చించుకుని అభివృద్ధి కార్యక్రమాల పట్ల శ్రద్ధ వహించి మన గ్రామాలు అభివృద్ధి బాటలో చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా చేతిపంపుని నవీన్ రాజ్, చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చోట, నాగూర్, షరీబ్, చిన్ని తదితరులు పాల్గొన్నారు


# వికసిత ఆంధ్ర కార్యక్రమం" ప్రారంభ సమీక్షసమావేశం....

ఎస్ రాయవరం **(అఖండ భూమి)** ఎం.డి.ఓ కార్యాలయంలో లో అన్ని శాఖల వారితో సమీక్ష సమావేశం. అనకాపల్లి జిల్లా యస్ రాయవరం మండలం ఈ. ఓ.పి.అర్.డి మరియు ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇన్చార్జి ఏ.ఎస్. ఓ.రమణి పర్యవేక్షణలో అన్ని శాఖల మండల అధికారులు కు 2047 కు వికసిత ఆంధ్ర గా రూపాంతరం చెందటమే లక్ష్యంగా అందరూ రాబోయే ఐదు సంవత్సరాలు వారి శాఖ ఏవిధంగా ప్రణాళికలు రూపొందిస్తే మన మండలం,మన జిల్లా ,మన రాష్ట్రం ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు దోహదపడుతుందని కావున శాఖలు వారీగా ప్రణాళికలు రూపొందిస్తే మన మండలం తరుపున రిపోర్ట్ తయారు చేసి ప్రభుత్వానికి మన మండల ఇన్చార్జి ఏ.ఎస్. ఓ ద్వారా పంపిస్తానని సత్యనారాయణ తెలిపారు. అలాగే ఈ సందర్భంగా ఏ.ఎస్.ఓ .. రమణి మాట్లాడుతూ ప్రతి శాఖ నుండి ప్రణాళికలు మెమిచ్చిన గైడ్ లైన్స్ ప్రకారం రూపొందించాలని ఆమె అన్ని శాఖల అధికారులు కు సూచించారు.

# కొయ్యూరులో ఘనంగా గురుపూజోత్సవం

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానాలు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
సమాజంలో అన్ని రంగాల్లో కంటే అత్యుత్తమైనది ఉపాధ్యాయ వృత్తే అని ఎంపీపీ బడుగు రమేష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటరమణ ఎంఈఓ రాంబాబు పేర్కొన్నారు గురువారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెం గిరిజన భవనంలో పి ఆర్ టి యు ఏపీ టీఎఫ్ గిరిజన ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా భారతదేశ ప్రప్రథమ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ ఏ రంగంలో ఎవరు ఏ స్థాయిలో ఉన్న దానికి మూల కారణం ఉపాధ్యాయులు లేని వారి నేర్పిన విద్యతోనే ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. సమాజంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ గౌరవించేది ఒక్క ఉపాధ్యాయులు నేఅని కొనియాడారు ఇదే కార్యక్రమం పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటరమణ మాట్లాడుతూ విద్యారంగంలో ఉపాధ్యాయులు ఎనలేని కృషి చేసిన ఫలితమే అనేకమంది ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారని ఆయన అన్నారు అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుంచి రావడంతోనే ఆయనను స్మరించుకుంటూ ఈ గురు పూజోత్సవం నిర్వహించుకుంటున్నామని వారు అన్నారు ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జిసిసి చైర్మన్ ఎం వి వి ప్రసాద్ ప్రసంగిస్తూ మన్య ప్రాంతంలో ఉపాధ్యాయులు అనేక ప్రయాసలకు గురై విద్యను అందించేందుకు మారుమూల ప్రాంతాల్లో కు వెళ్తున్నారని అన్నారు మన్యంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు అనంతరం మండలంలో ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉపాధ్యాయులు గడుతూరి వెంకటేశ్వర్లు. జల్లి





లక్ష్మి వసపరి లీలావతి, దూసరి నాగమణి శ్యామల శకుంతల గొల్లపల్లి రాజశేఖర్ పోతురాజు మురళీకృష్ణ లను దుస్సాల్వల తో సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం కొయ్యూరు ఎస్సై రామకృష్ణ పి ఆర్ టి యు ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు

# "హెచ్.ఐ.వి . పైన గ్రామస్తులకు అవగాహన"

నక్కపల్లి **(అఖండ భూమి)**
మండలంలో పెద్ద తీనార్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో" మీకు తెలుసా "గురువారం రోజు న డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ



హెచ్.ఐ.వి.మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల
గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వం లో" మీకు తెలుసా"
జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి క్యాంపెయిన్
కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. సూపర్వైజర్ డి.రమణ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ , డయేరియా,వీటి పైన గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది మరియు .జనాభా లో హెచ్ ఐవి మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అవగాహన మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన
కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్. ఐ.వి .పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా , హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండలం పెద్ద తెనర్ల మరియు సి.హెచ్.ఎల్. పురం గ్రామాలలో సచివాలయ సిబ్బంది,హెల్త్ స్టాఫ్, ఏ .ఎన్. ఎం. ఆశ వర్కర్స్, వార్డ్ మెంబర్స్, యూత్ మెంబర్స్,సూపర్వైజర్ డి. రమణ ఎం .లక్ష్మి వై. అప్పలనర్స మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# "కిషోర్ బాలికలు వ్యక్తిగత శుభ్రత పై అవగాహన సదస్సు,.....

యస్ రాయవరం **(అఖండ భూమి)**
మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల లింగరాజు పాలెం లో వున్న మహాత్మా బాపు పూలే బాలికల హాస్టల్ లో చదువుచున్న కిషోర బాలికల అందరికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఎస్. వి.శక్తి ప్రియ మరియు డాక్టర్ జయలక్ష్మి గైనకాలజిస్ట్ వారి ఆధ్వర్యంలో కిషోర్ బాలికలు అందరికీ నెలసరి సమస్యలు ( మోనోపాజ్), వైట్ డిస్చార్జ్ సమస్యలు (పరిశుభ్రత గురించి), ఆడపిల్లలందరూ సానిటరీ న్యాప్కిన్స్ ఏ విధంగా వాడాలి అనేదాని గురించి, అలాగే బ్రెస్ట్ క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్, గురించి అవగాహన కల్పించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే దాని గురించి పిల్లలందరికీ డెమోనిస్ట్రేషన్ మరియు ఎవర్నెస్ ఆడపిల్లలు అందరికీ పరిపూర్ణంగా అవగాహన సదస్సు విజయవంతం చేయడం జరిగింది.డాక్టర్ ఎస్. ఎస్.వి.శక్తి ప్రియ మరియు డాక్టర్ జయలక్ష్మిగైనకాలజిస్ట్ సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ ఆడపిల్లలు అందరూ ప్రతినెలా నెలసర్లు (మోనోపోజ్) రక్తస్రావం జరుగుతూ ఉంటుంది, దానివల్ల హిమోగ్లోబిన్ లెవెల్స్ తగ్గుతూ ఉంటాయి అలా తగ్గిన ఆడపిల్లలో నీరసించి పోవడం,చదువు మీద ఏకగ్రత చేయకపోవడం, కాళ్లు చేతులు పీకడం, మతిమరుపు, ఆవేశం ఎగ ఊపిరి రావడం, అలాగే ఆటపాటలు పట్ల శ్రద్ధ లేకపోవడం,గేమ్స్ గ్రిక్స్ వంటి ఆటలు ఆడటానికి శక్తి లేకపోవుట ఇటువంటి సమస్యలతో ఎక్కువమంది ఆడపిల్లలు బాధపడుతూ ఉంటారు. అటువంటి ఆడపిల్లలందరిని గుర్తించి స్పెషల్ గా కేర్ తీసుకుని వారికి ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ నెలలో నాలుగు సార్లు అంటే ప్రతి లక్ష్మివార%శీ% నాడు (వారానికి ఒక్కసారి) క్రమేపి ఇవ్వడం జరుగుతుంది. ఈ టాబ్లెట్స్ వాడడం వల్ల పిల్లలు అందరికీ కూడా రక్తం సమృద్ధిగా చేరుతుంది మరియు రక్తహీనత నుండి బయటపడటానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి



తదఅనుగుణంగా పిల్లలకు ఈ ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ క్రమం తప్పకుండా ఇవ్వవలసిందిగా ప్రిన్స్ పల్ కు సూచించడం జరిగింది. అలాగే ముఖ్యంగా పిల్లలందరూ కూడా ప్రతిరోజు శుభ్రంగా రెండు పూటల స్నానం చేయాలని అలాగే మనం వేసుకునే బట్టలు కూడా రోజు విడిచి రోజు మార్చుకోవాలి అని, ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత శుభ్రత పాటించాలని,భోజనం కు ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని, అలాగే మనం త్రాగే నీరు మరగ కాచి చల్లార్చిన తర్వాత పిల్లలందరికీ ఇవ్వవలసిందిగ స్కూలు ప్రిన్సిపల్ ని కోరడం జరిగింది. అలాగే ముఖ్యంగా పిల్లలు అందరూ హాస్టల్లో ఉంటారు కాబట్టి చాలామంది పిల్లలకు స్కిన్ ఎలర్జీ సమస్యలు ఎక్కువగా ఉంటాయి, అటువంటి ఆడపిల్లలు ఎవరైనా ఉంటే గనుక సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చి వైద్యధికారి వద్ద చూపించవలసిందిగా కోరారు.అలాగే హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య సిబ్బంది,హెల్త్ సెక్రటరీ-జి.బేబీ, ఆశ కార్యకర్తలు , స్కూల్లో ఉన్నటువంటి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతా నారాయణ మూర్తి కి జిల్లా ఉత్తమ ఉపాద్యాయుడు అవార్డు....

శంఖవరం**(అఖండ భూమి)**
కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కరప గ్రామనికి చెందిన చింతా నారాయణ మూర్తి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందారు, ఈయన 2002 లో విద్యా వాలంటీర్ గా నాలుగు సంవత్సరాల పాటు కరప ఉన్నత పాఠశాల లో పని చేయడం జరిగింది. తదుపరి 2005 లో శంఖవరం శ్రీ పర్వత సత్యనారాయణ మూర్తి





జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి స్థాయి ఉపాధ్యాయవృత్తిని చేపట్టి తదుపరి 2009 లో శ్రీ పబ్బినీడి పాపారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురజనాపల్లి లోనూ 2017 లో మళ్లీ శంఖవరం ఉన్నత పాఠశాల లోనే పనిచేసి 2023 లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు లో జాయిన్ అయ్యారు. ఈ 19 సంవత్సరాల సర్వీస్ లో ఇతను అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థాయి లోకి తీసుకు వెళ్ళడం జరిగింది. అనేక మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతన పరీక్ష స్కాలర్ షిప్ సాధించేలా చేయడం జరిగింది. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైనా ప్రవృత్తి రీత్యా సంఘ సేవకుడి గా తన మాతృమూర్తి చింతా చంద్రావతి పేరు మీదుగా అనేక సేవాకార్యక్రమాలు చేయడమే కాకుండా చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక ఆర్థిక కార్యదర్శిగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది అభాగ్యులకు వైద్యపరంగానూ, విద్యా పరంగాను సహాయం చేయడం ఆకలి గొన్న వారికి ఆకలి తీర్చడం రక్త కొరత తో ఇబ్బంది పడుతున్న వారికి%ి% రక్తాన్ని అందించడం కోసం స్వయంగా తానే 19 సార్లు రక్తాన్ని అందించిన ఘనత ఇతనిది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందిన సంధర్భంగా వీరిని మండల విద్యాశాఖాధికారులు ఎస్. డేవిడ్,పి. జాన్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించారు.

# వినాయక చవితి ఉత్సవాల పందిళ్ళలకు అనుమతి తప్పనిసరి.

## కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు.

కడియం**(అఖండ భూమి)**
వినాయక చవితి ఉత్సవాల పందిళ్ళు ఏర్పాటు చేసేవారు తప్పని సరిగా పోలీస్ శాఖ అనుమతులు తీసుకోవాలని కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కడియం మండల పరిధిలో విగ్రహాలు పెట్టుకుని పందిరిలు, మండపాలు ఏర్పాటు, నిమజ్జనాలకు పోలీసుల అనుమతులు తప్పనిసరిని, ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణలకు తావు లేకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపు కోవాలన్నారు. సాంస్కృతిక కార్ర్యమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు వంటివి జరిపినట్లయితే గణేష్ ఉత్సవ కమిటీల వారిదే పూర్తి బాధ్యతని, అటువంటి వారిపై తగిన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గణేష్ ఉత్సవ కమిటీలు పోలీసు వారి దగ్గర నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు తీసుకోవాలన్నారు. వాటి కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల మొబైల్ ఫోన్ కు వస్తుందన్నారు. ఆ తరువాత ఉత్సవ కమిటీలు గణేష్ ఉత్సవ. నెట్
%https://ganeshutsav.net
%అనే వెబ్ సైట్ లో గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందో, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుందో, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారో వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి వెళ్తుందన్నారు. ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్నిమాపక మరియు విద్యుత్ శాఖల సిబ్బంది



బృందంలా ఏర్పడి, మండపం ఏర్పాటు చేయు స్థలాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించి, సానుకూలంగా ఉంటె క్యూ అర్ కోడ్ తో నిరభ్యంతర పత్రం జారీ చేస్తారని సిఐ.వెంకటేశ్వరరావు తెలియజేశారు.

# శ్రీచైతన్య స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

యానాం/తాళ్ళరేవు **(అఖండ భూమి)**
శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎ.జి.యం యం.వి సురేష్ ఆధ్వర్యంలో కాకినాడ రీజనల్ ఇంచార్జ్ పి.గోపీనాథ్ పర్యవేక్షణలో యానం/ సుంకరపాలెం శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి గిరిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి గిరిధర్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన ఉపాధ్యాయ జీవిత అనుభవాలు నేటి ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శప్రాయం అని తెలియజేస్తూ మంచి ఉపాధ్యాయులుగా ప్రతీ ఒక్కరు పేరు తెచ్చుకోవాలని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె శ్రీ చైతన్య యానం బ్రాంచ్ మరియు సుంకరపాలెం బ్రాంచ్ లలో ఉన్నటువంటి ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులందరికీ కూడా సుమారు వందమందికి ఘనసత్కారం చేశారు.



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క ఉపాధ్యాయ జీవితాన్ని-భావాలను మననం చేసుకుంటూ ప్రతీ ఉపాధ్యాయునికి సందేశాన్ని
వివరించారు.తాను కొవ్వొత్తులా కరిగిపోతూ విద్యార్థి జీవితంలో వెలుగును నింపేవారని గురువు దేశభవిష్యత్తు తరగతి గదుల్లోనే పునాది వేయబడుతుందని ఆపునాది వేసేది ఉపాధ్యాయుడే నని నవ సమాజ స్థాపనకు పాఠశాల ప్రథమ సోపానమని నిర్మాత ఉపాధ్యాయుడేనని ఉపాధ్యాయుని యొక్క పాత్ర నవ సమాజ స్థాపనలో ఎంతో ఉందని ఈ సందర్భంగా ఉపాధ్యాయుల యొక్క బాధ్యతలను ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు విజయలక్ష్మి గిరిధర్ గుర్తు చేశారు. ఇంతమంది ఉపాధ్యాయులను సన్మానించే అవకాశం నాకు లభింప చేసినందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలకు,ఉపాధ్యాయులకు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల కో-ఆర్డినేటర్ టి.శ్రీనివాస్,
సుంకరపాలెం డీన్- టి.వెంకటరత్నం,
యానాం డీన్- యం.శేషగిరిరావు,ఎ.ఒ- కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ లు ఉషారాణి, విజయలక్ష్మి,ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ అన్నపూర్ణ, ఉపాధ్యాయిని- ఉపాధ్యాయులు,విద్యార్థిని-విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి కి అమలాపురం జర్నలిస్ట్

## కె విశ్వనాథ్ విరాళం



అమలాపురం **(అఖండ భూమి)**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి సహాయ నిధికి అమలాపురం రాజ్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కె విశ్వనాథ్ 25 వేల రూపాయలు విరాళం ఇచ్చారు.ఈ మేరకు ఆయన గురువారం ఉదయం అమలా పురం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ని కలిసి చెక్కును అందించారు.తన వంతు బాధ్యత గా సహాయం అందించిన విశ్వనాథ్ ను కలెక్టర్ అభినందించారు..

# బాల్యానికి "బలం'

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం **(అఖండ భూమి)**



పోషకాహారం లోపం చిన్నారుల ఆరోగ్యాన్ని హరిస్తోంది. తగిన మోతాదులో పోషకాలు అంతక బాల్యం బక్క చిక్కుతోంది.5, 6 లోపు పిల్లలకు శారీరిక ఎదుగుదల, వయసుకు తగ్గ బరువు ఉండటం లేదు. సమతుల ఆహారం అందకపోవడమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. అయితే ఈ సందర్భంగా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి పిల్లల వైద్యాధికారి వికాస్ పిల్లల పోషకాకర సమస్య విషయమై తగు సూచనలు జాగ్రత్తలు ఈ సందర్భంగా తెలియపరచడం జరిగింది. పిల్లలు శారీరక మానసిక ఎదుగుదలతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు సమతుల ఆహారం ఇవ్వాలన్నారు. ఇందులో భాగంగా తాజా కాయగూరలు, పండ్లు, వాటితోపాటు కొవ్వు పదార్థాలు తక్కువగా ఉన్నవి, తగినంత తీపి ఇస్తుండాలన్నారు. అలాగే ఒకే విధమైన ఆహారం కాకుండా వివిధ రూపాల విధానంగా తయారుచేసి పిల్లలకు పెడుతూ ఉండాలని అలాగే రోజు ఒకే రకమైన ఆహారం కాకుండా మార్పులు చేస్తుండాలని ఈ సందర్భంగా తగు సూచనలు జాగ్రత్తలు తెలియపరచడం జరిగింది.

# ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేనిది- బడుగు కృష్ణ

బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో **(అఖండ భూమి)**



ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేనిది నా తల్లిదండ్రులు నన్ను నవ మాసాలు మోసి నాకు జన్మనిచ్చి మాతృభూమికి అందించారు ఉపాధ్యాయులు పలక బలపం పట్టించి విద్యా భ్యాసాన్ని అందించారు మా గురువులు పూజ్యులు ప్రముఖ అడ్వకేట్ (లాయర్) బాపట్ల జిల్లా రిపోర్టర్ క్రోసూరి లక్ష్మీనారాయణ కృష్ణ అనే నన్ను ఫోటో గ్రాఫి, వీడియోగ్రఫీ రంగాల్లో మెలుకువలు నేర్పించారు పత్రిక రంగంలో పాత్రికేయుడుగా ఓనమాలు దిద్దించి ఒక పిట్ట వాని పాలెం మండలం రిపోర్టర్ నుండి ఈరోజు బాపట్ల జిల్లా దినపత్రిక బ్యూరోగా ఒక ఉన్నత స్థాయిలో నిలబెట్టి నా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన గొప్ప ప్రేమ మయుడు మా గురు పూజ్యులు క్రోసూరి లక్ష్మీనారాయణ ఆయనను నాకు ఆ దేవుడు ఇచ్చిన ఒక గొప్ప వరం మీ ప్రేమ అనురాగం ఆప్యాయత వెలకట్టలేనిది ఏమిచ్చిన మీరుణం తీర్చుకోలేనిది గురుపూజోత్సవం పర్వదినాన్ని పురస్కరించుకుని మీకు పాదాభి వందనాలు తెలియజేస్తూ గురుపూజోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను

# వేమగిరిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కడియం **(అఖండ భూమి)**



ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కడియం మండలం వేమగిరి నెం.1 మండల పరిషత్ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ మోర్త రామతులసి రవి ఆధ్వర్యంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులను పూలమాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతలు తీసుకుంటారని సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.వరలక్ష్మి, రమణకుమారి, శాంతి సరోజ, శ్యామల గౌరీ, కవిత, సి ఆర్ ఎం టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్.

యానం**(అఖండ భూమి)**




ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా యానం మహాత్మా గాంధీ బాలుర ఉన్నత హైస్కూల్లో చిల్డ్రన్స్ ఆడిటోరియం లో డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు యానంలో ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు యానం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయుని-ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఉపాధ్యాయుడే రుషిజీవన-వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు-సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఆయనే మనందరికీ విద్యా-బుద్ధులు నేర్పే గురువు అని అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారని శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు అని,ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి విద్యాబుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అని అందుకే పెద్దలు మాతృదేవో భవ పితృదేవో భవ ఆచార్య దేవోభవ అన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో

సి.బి.ఎస్.సి సిలబస్ పాఠ్య బోధన ఉపాధ్యాయులకు కష్టమైనపని కానీ ప్రతీ ఒక్కరూ కూడా పుదుచ్చేరి వెళ్లి అక్కడ శిక్షణ పొంది మళ్లీ ఇక్కడ ఉన్న విద్యార్థులకు బోధించడం అనేది చాలా గొప్ప విషయం అని,ఉపాధ్యాయులు కి అనేకమైన సమస్యలు ఉన్నాయని సీనియారిటీ మరియు సర్వీస్ కి సంబంధించిన అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని వాటిపై విద్యశాఖ మంత్రి మరియు సెక్రటరీలతో చర్చలు జరిపి వారికి అన్నివిధాలా అండగా ఉంటానని చెప్పారు. ప్రభుత్వం నుండి కొన్ని స్కీమ్ ల కోసం సీబీఎస్సి విద్యావిధానం,పిల్లల తల్లి దండ్రులుకి అవగాహన కల్పించే బాధ్యత కూడా ఉపాధ్యాయుని -ఉపాధ్యాయులకి ఉందని పిల్లలను మంచి ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా ప్రతీ ఒక్కరూ కూడా కృషి చేయాలని ఎమ్మెల్యే గొల్లపల్లి ఈ సందర్భంగా తెలిపి ఉత్తమ ఉపాధ్యాయుని- ఉపాధ్యయులను ఎమ్మెల్యే గొల్లపల్లి సన్మానించడం జరిగింది.ఉత్తమ విద్యార్థులకు కి బహుమతి ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పరిపాలనా అధికారి మునిస్వామి ,విద్య శాఖ అధికారి ప్రవీణ్ , సర్వశిక్షా అభియాన్ ఏ. డీ.పీ.సి-కమిడి ప్రభాకర్ మరియు ఉపాధ్యాయుని- ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...

(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం **(అఖండ భూమి)**



నర్సీపట్నం జూనియర్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం అనేది అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుండి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎన్నికైన రాధాకృష్ణన్ గారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చిన్నారావు, శర్మ, శంకర్, మనీ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు తెలియజేశారు.

# లిల్లీపుట్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు..

-గురువుల వేషధారణలో అలరించిన విద్యార్థులు

-చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

-గురువులను సన్మానించిన విద్యార్థులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)**





ఆర్మూర్ పట్టణం 25వ. వార్డు యోగేశ్వర కాలనీలోని లిల్లీపుట్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువుల వేషధారణలో విద్యార్థులు పాఠాలను బోధించారు. గురువులకు శాలువాలతో సన్మానాలు చేశారు. చక్కగా పాటలు బోధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి ఆయన మాట్లాడుతూ అజ్ఞానం. అంధకారాన్ని పారద్రోలి విజ్ఞానం. వెలుగును విద్యార్థులకు నింపి. క్రమశిక్షణ నేర్పుతూ. భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతూ. మాతృభాషలోని మాధుర్యాన్ని చూపిస్తూ. తెలుగులోని వెలుగులను నేర్పే వాడే ఉపాధ్యాయుడని ఆయన విద్యార్థులకు సూచించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలకు బదులుగా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని ఆయన సూచించడంతో అప్పటినుండి సెప్టెంబర్ 5న. ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ప్రిన్సిపాల్ దాస్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని. మంచి చదువులు చదివి ఆ చదువును ఇతరులకు పంచాలన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయిని. ఉపాధ్యాయులు. విద్యార్థులు. చిన్నారులు పాల్గొన్నారు.

# భవానిపేట్ పోతారం గ్రామాల దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



అకాల వర్షంకు దెబ్బతిన్నటువంటి భవానిపేట్ నుండి పోతారం వెళ్లే రహదారి మరియు బ్రిడ్జి ను పరిశీలించిన కామారెడ్డి శాసన సభ్యులు వెంకటరమణారెడ్డి కూలిన బ్రిడ్జిని పరిశీలించారు. బాధ్యులపై చట్టమైన





పరమైన చర్యలు తీసుకుంటామని దీనిపై వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈవీఎంల వద్ద గట్టి పోలీసు నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పోలీస్ ,రెవెన్యూ శాఖల, అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల ఈవిఎమ్ గోడౌన్స్ ను గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించి గోడౌన్ లో సీసీ కెమెరా పర్యవేక్షణలో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎ గోడౌను సందర్శించి ఈవీఎంల భద్రతను పరిశీలించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

# రంగోలి గణపతి వాడకుండా మట్టి గణపతి వాడాలి.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ప్రజలకు సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి పర్యావరణహితమైన మట్టి గణపతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో వినాయకుని ప్రతిమలను పూజించడం, అనంతరం నీటి వనరులలో నిమజ్జనం చేయడం మన సాంస్కృతిలో భాగమని అన్నారు. ఆనందంగా జరుపుకునే ఈ పండుగ వలన పర్యావరణానికి అపాయం కలుగకూడదని రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండలి వారి ద్వారా మట్టి వినాయకులను సిద్ధం చేసి ఉచితంగా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని అధికారులు సిబ్బందితో పాటు, మున్సిపాలిటీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో కూడా మట్టి గణపతులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసేందుకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని ప్రజలు మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ రెడ్డి, సిపిఓ రాజారామ్, జెడ్పి సీఈఓ చందర్ నాయక్, డిపిఓ శ్రీనివాస్, డిడబ్ల్యుఓ బావయ్య వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులను రోడ్డు పాలు చేసిన రేవంత్ సర్కార్

**అయోమయంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు**

**ఆందోళన చెందుతున్న విద్యార్థి తల్లిదండ్రులు**

**సబ్బని రాజేంద్రప్రసాద్ ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి**

బెల్లంపల్లి **(అఖండ భూమి)**

గురువారం రోజు బెల్లంపల్లి పట్టణంలో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్)ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ...

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా సంవత్సరం ప్రారంభమై 3నెలలు అవుతున్నప్పటికి అకాడమిక్ మధ్యలో సాంఘిక సంక్షేమ కళాశాలల్లో పని చేసే సబ్జెక్ట్ అసోసియేట్స్, పార్ట్ టైమ్ అధ్యాపకులను అందర్నీ తొలగిస్తూ ఈనెల 3న ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని,కారణాలు ఏమీ చెప్పకుండానే ఉన్నపలంగా ఈ తొలగింపులు చేపట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ కాలేజీల్లో పనిచేస్తున్న దాదాపు 250 మంది సబ్జెక్ట్ అసోసియేట్స్, 4500 మంది పార్ట్ టైమ్ అధ్యాపకులు,టీచర్ల తో పాటు ప్రత్యక్షంగా,పరోక్షంగా వారిపై ఆధారపడి వుండే వేలాదిమంది రోడ్డున పడ్డారని,లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారం లోకి నెట్టివేసే విధంగా వారి జీవితాలతో ఈ రేవంత్ సర్కార్ ఆటలాడుతూ,వారిపై సవితి తల్లి ప్రేమా చూపిస్తుందని,గురుకులాలను నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తుందని, బడుగు,బలహీన వర్గాల పిల్లలు మాత్రమే అభ్యసిస్తున్న గురుకులలో మెరుగైన నాణ్యమైన విద్యతో పాటు వసతులు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులను ఏర్పాటు చేయకపోగా ఉన్న ఉపాధ్యాయులను తొలగించడం




చాలా సిగ్గు చేటని అన్నారు.ఈ ఉపాధ్యాయులందరిని గురుకుల బోర్డు నిర్వహించిన వ్రాత పరీక్షలో,మౌఖిక పరీక్షలో,డెమోలో నెగ్గిన తర్వాతే విధుల్లో చేర్చుకున్నారని..ఇపుడు వారిని ఏ కారణంగా తొలగించారో చెప్పాలని, ఇప్పటికే పని చేస్తున్న వారిని అలాగే కొనసాగిస్తామని ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ,ఇప్పుడు అకస్మాత్తుగా తొలగించడంతో వారితో పాటు విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంలో పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారని,ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ ఉత్తర్వులు వెనక్కి తీసుకొని ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాకేష్,నరేష్,మహేష్,శ్రీకాంత్,రాజు,రవి తదితరులు పాల్గొన్నారు...

# దర్జాగా దోచేస్తున్నారు.. పోలీసులు ఏం చేస్తున్నారు..?

**-మంగళవారం అర్ధరాత్రి భారీ చోరీ**

**-నాలుగు తులాల బంగారం.. 1.80 లక్షల నగదు అపహరణ**

**-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన**

**-జర్నలిస్టులకు సమాచారం ఇవ్వని పోలీసులు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిపల్లి తిరుమల కాలనీ లో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు వేసిన ఇంటికి తాళం పగలగొట్టి ఇంటిలో చొరబడి నాలుగు తులాల బంగారం. లక్ష 80వేల నగదును గుర్తుతెలియని దుండగులు దోచేశారు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.




డిటిడిసి కొరియర్లో పనిచేసే మహేష్ తల్లి ఆరోగ్యం బాగా లేనందున ఇంటికి తాళం వేసి చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లారు. రాత్రికి తిరిగి వచ్చి చూస్తే ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఇంట్లో ఉన్న నాలుగు తులాల బంగారం. బ్యాంకులో జమ చేయాల్సిన లక్ష 80వేలు కనిపించడం లేదని మహేష్ పోలీసులకు తెలిపాడు. పోలీసులు క్లూస్ టీం వారిని రప్పించి ఆధారాలు సేకరించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నో సంఘటనలు జరుగుతున్న జర్నలిస్టులకు సమాచారం ఇవ్వకపోవడాన్ని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల వ్యవహారంపై పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...






(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, **(అఖండ భూమి)**

నర్సీపట్నం బీసీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో గురుపూజోత్సవ వేడుక కార్యక్రమాలు నిర్వహినగా జరిగాయి అని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం అర్థాన్ని అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ గారి జీవిత అనుభవాలను గూర్చి విద్యార్థులకు తెలియజేయడం వంటి కార్యక్రమాలు జరుపనట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పి. వెలుగు రాణి, ఎన్. వయోలా లిలియన్, బి. శ్రీనివాసరావు, కె. భాస్కర్ రావు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనట్లుగా తెలియజేయడం జరిగింది.

# అవినీతికి పాల్పడిన వెలుగు అధికారులపై చర్యలు చేపట్టండి.

**కడియపులంక సర్పంచ్ పాటంశెట్టి రాంజీ.**

కడియం**(అఖండ భూమి)**

కడియం మండలం కడియపులంక గ్రామంలో ఇటీవల జరిగిన డ్వాక్రా సంఘాల రుణాలు బ్యాంకులో రుణాల చెల్లింపులో లక్షలాది రూపాయల అవకతవకలు జరగడంతో దీనిపై లోతుగా దర్యాప్తు చేసి అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయాలని కడియం మండలం కడియపులంక సర్పంచ్ పాటంశెట్టి రాంజీ డిమాండ్ చేశారు. దీనిపై రాజమండ్రిలో గల వెలుగు (డిఆర్డిఎ) పిడి ఎన్విఎస్ మూర్తికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు గ్రూపులకు సంబంధించి సుమారుగా రూ.20 లక్షలు కడియపులంక డ్వాక్రా యానిమేటర్ గోల్మాల్ చేశారని డ్వాక్రా సంఘ సభ్యులు ఆరోపించారని, కడియపులంక పంచాయతీలో 10 క్లస్టర్ పరిధిలోగల కడియపులంక, బుర్రిలంక, వెంకాయమ్మపేటలో సుమారు 30 డ్వాక్రా గ్రూపులను పరిశీలిస్తే మరింత అవకతవకులు బయటపడే అవకాశం ఉందని సర్పంచ్ రాంజీ అన్నారు. ఈ సంఘటనపై మరింత మంది అధికారుల హస్తం ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత 20 నెలలుగా పలు డ్వాక్రా సంఘాలు బ్యాంకులలో తీసుకున్న రుణాలను జమ చేయకపోయినా బ్యాంకు



అధికారులు కానీ వెలుగు అధికారులు కానీ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. దీనిపై లోతుగా పరిశీలన చేసి అవినీతికి పాల్పడిన సిబ్బందిపై తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడపాటి రాజేశ్వరి, కట్టా శివ, గట్టి చంద్ర దేవి, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులలో నేడే స్పాట్ అడ్మిషన్లు..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

ఆర్మూర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ. బైపీసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకై శుక్రవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2024 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఒకేసారి పరీక్ష రాసి పాసైన వారు ఉదయం 10 గంటలనుండి 12 గంటల లోపు విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు. గురుకుల విద్యాలయాల సంస్థ రిజర్వేషన్ నిబంధనలు. మెరిట్ ప్రతిపాదికన దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు తక్షణ ప్రవేశాలు కల్పించబడుతాయని అర్హత. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# దేగాం ఆరోగ్య కేంద్రం అకాస్మిక తనిఖీ.. -జిల్లా వైద్యాధికారిణి రాజశ్రీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)**



ఆర్మూర్ మండలంలోని దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారిణి రాజశ్రీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న పరికరాలను పరిశీలించి. సీజనల్ వ్యాధుల అప్రమత్తంగా ఉండాలని ఆమె వైద్యులకు సూచించారు. డాక్టర్లు. సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్యాధికారిణిగా నియామకమై మొదటిసారి దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన సందర్భంగా బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి యాదగిరి ఆమెను శాలువాతో సన్మానించారు. ఈమె వెంట డాక్టర్ నాగరాజు. డాక్టర్ దినేష్. పవన్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ గడ్డం గంగారెడ్డి. బొడ్డు శ్రీనివాస్. సిబ్బంది ఉన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం రోజున కళాశాల ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం

భద్రాచలం,**(అఖండ భూమి)**




గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భద్రాచలం చర్ల రోడ్ లోని మైనారిటీ గురుకుల పాఠశాలలో కళాశాల ప్రిన్సిపల్ రాజా సమ్మయ్యను ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజర్ ఎస్ కె ఉస్మాన్ కమిటీ తరపున శాలువా బొకే తో సత్కరించడం జరిగింది.


ఈ కార్యక్రమంలో ఉస్మాన్ మాట్లాడుతూ... ప్రపంచంలో ఎన్ని వృత్తులు ఉన్న వారందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అందుకే ఆ వృత్తి అంటే నాకు ఎంతో గౌరవం అని... కలలు కనండి అవి నెరవేరేవరకు శ్రమించండి అని మాజీ భారత రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం చెప్పే వారని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న గురువులందరికీ ఉపాధ్యాయు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె అలీమ్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ,సహాయ కార్యదర్శి ఎస్.కె సైరుద్దీన్,యాకూబ్ పాషా,ఎండి బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి అత్యవసర విభాగం లో తప్పిన విద్యుత్ ప్రమాదం

**అధికారుల నిర్లక్ష్యం వల్లనే అత్యవసర విభాగంలో విద్యుత్ షాక్:**

బెల్లంపల్లి **(అఖండ భూమి)**






బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి లో గురువారం రోజు అత్యవసర విభాగం నందు గోడలకు విద్యుత్ సరఫరా కావడం ద్వారా ప్రాణాపాయం నుండి బయట పడిన పేషెంట్స్,దీనికి మూల కారణం సింగరేణి ఆసుపత్రి సూపర్డెంట్ బాధ్యత వహించవలసిందిగా, మరియు ఇతని నిర్లక్ష్యం ద్వారా గురువారం సంభవించిన విద్యుత్ సరఫరా నిదర్శనం ఎందుకంటే అన్నిటిని చూసుకునే బాధ్యత సంబంధిత ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ పై ఉంటుంది అతని నిర్లక్ష్యం వల్లనే గత నాలుగైదు రోజుల నుండి కురిసిన వర్షం ద్వారా ఈరోజు క్యాజువల్ కి విభాగం నందు విద్యుత్ గోడలకు సరఫరా కావడం జరిగినది.పేషంట్ల పైన మరియు ఆస్పత్రి పరిసరాల ప్రాంతాలలో ఏం జరుగుతుందో చూసుకునే బాధ్యత నుండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది జరిగిన సంఘటనకు నిదర్శనం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తగు చర్యలను తీసుకోవాల్సిందిగా సింగరేణి గని కార్మిక సంఘం సంబంధిత అధికారులను హెచ్చరిస్తున్నది.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా , డిమాండ్ చేస్తున్నదనీ సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్ అన్నారు...

# సేవా పథంలో "చెల్లుబోయిన"కుటుంబం.

## పేదలకు దుస్తులు,ఆహార పొట్లాలు పంపిణీ..

కడియం **(అఖండ భూమి)**



కడియం మండలం వేమగిరి గ్రామానికి చెందిన దివంగత చెల్లుబోయిన లక్ష్మి నాలుగవ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ 2 కో ఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పేదలకు దుస్తులు,ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. తమ ఇంట్లో కుటుంబసభ్యులు స్వయంగా వంట చేసి, ప్యాకింగ్ చేసి వృద్ధులకు, అనాధలకు, నిరుపేదలకు ఆహార పొట్లాలు, దుస్తులు అందజేసి వారి వితరణ శీలత చాటుకున్నారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించి వారి పట్ల మానవతా ధృక్పథంతో స్పందించి వీటిని అందజేయడం జరిగిందని అన్నారు. తమ గ్రామంతో పాటు రాజమహేంద్రవరం పుష్కర ఘాట్, గోదావరి గట్టు పరిసర ప్రాంతాల్లో ఉన్న అనాధలు, ముసలి వాళ్లకి కూడా అందించామని శ్రీనివాస్ కుటుంబసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ సూరపరెడ్డి జానకి రామయ్య, స్థానిక నాయకులు అప్పారి అన్నవరం, దంగేటి రాంప్రసాద్,గుత్తుల శేషగిరి, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, వాసంశెట్టి నాగబాబు, జోగి చక్రవర్తి, జోగి గోవిందు, ఈదుపుగంటి హరిప్రసాద్ (బుజ్జి), ద్రాక్షరపు వాసు, వాసంశెట్టి వెంకటరమణ (కొండ), జోగి వెంకటేశ్వరరావు, పితాని గోవిందు, దంగేటి శివ, చిరంజీవి, నూతుకుర్తి కృష్ణ తదితరులు దివంగత లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# ఉపాధ్యాయుడే బ్రహ్మ

## - జ్ఞాన భారతి సెక్రటరీ జోహార్ ఖాన్

ఇచ్ఛాపురం: **(అఖండ భూమి)**



విద్యార్థుల తల రాతలు రాయగల బ్రహ్మ ఉపాధ్యాయుడని, ప్రతి ఒక్కరి జీవితంలో దారి చూపే దిక్సూచిగా ఉపాధ్యాయులు ఉంటారని జ్ఞాన భారతి పాఠశాల సెక్రటరీ, సీఈవో జోహార్ ఖాన్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ.. జీవితంలో రుణం తీర్చుకోలేని వ్యక్తి ఉపాధ్యాయుడని, ఉపాధ్యాయుడు అందించే విజ్ఞానం జీవితకాలం దారి చూపుతుందని పేర్కొన్నారు. కాలానుగుణంగా ఉపాధ్యాయుడి నిర్వచనం మారుతున్నప్పటికీ ఉపాధ్యాయుని ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని అన్నారు. కృత్రిమ మేధ సైతం ఉపాధ్యాయునికి ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని అభిప్రాయపడ్డారు. అందుకే ప్రపంచం ఉపాధ్యాయుడి కి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, భారతదేశంలో ఉపాధ్యాయుడిని ప్రత్యక్ష దైవంగా భావిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ముఖ్య వక్త ఎల్ చిరంజీవిరావు,ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా తదితరులు ప్రసంగించగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు సయ్యదా సుల్తానా,మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, పి ఈ టి లు కైలాస్ కుమార్ పండా, డి రాము తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సాయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లిన యువనేత బండారు సంజీవ్.

## యువనేతను అభినందించిన సిఎం చంద్రబాబు.





ఆలమూరు **(అఖండ భూమి)**

కొత్తపేట నియోజకవర్గం నుండి విజయవాడ వరద బాధితుల కోసం తీసుకెళ్ళిన సాయాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు యువనేత బండారు సంజీవ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారి దృష్టికి తీసుకెళ్లారు. బియ్యం, వాటర్ బాటిల్స్, పాల ప్యాకెట్స్, కూరగాయలు అందించడంపై సిఎం చంద్రబాబు యువనేత సంజీవ్ ని అభినందించారు.

# అధికారులుతో అత్యవసర సమావేశం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్.







యానం **(అఖండ భూమి)**

యానం శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ పరిపాలనా అధికారి వారి కార్యాలయం లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ధవలేశ్వరం వద్ద వరద-ఉధృతి పెరగడంతో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయక చర్యలు తీసుకోవాలని లోతట్టు ప్రాంతాలలో ఉన్న గ్రామాల్లోకి నీరు ప్రవేశించకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని,

టైడల్ లాక్ దగ్గర గల కల్వర్టు నుండి మోటర్లు సహాయంతో నీరు మళ్లించాలని అధికారును ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రాంతీయ పరిపాలనా అధికారి మునిస్వామి, ఎస్పీ-రాజశేఖరన్,సి ఐ షణ్ముగం,ప్రజాపనుల శాఖ ఏ-ఈ,జె-ఈ మరియు తాసిల్దార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం


ఇచ్ఛాపురం: **(అఖండ భూమి)**



విధులలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ బోర పుష్ప ,అధికారులు ఘనంగా సన్మానించారు. మండల ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం ఓ ఫంక్షన్ హాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉద్యోగ నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ నర్తురామారావు, ఎంపీపీ బోర పుష్ప, ఎంఈఓ కే అప్పారావు ఇతర మండల అధికారులు ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లోకెల్లా పవిత్రమైన వృత్తి అని అన్నారు. విజ్ఞానాన్ని అందించి అద్భుతమైన జీవితాన్ని ప్రసాదించే ఉపాధ్యాయులు దేశానికి సంపదని అన్నారు. ఎంపీడీవో, తహసిల్దార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులకు ఆదాయం పట్ల ఉన్న శ్రద్ధ పారిశుద్ధ్యం పై లేదు

బెల్లంపల్లి **(అఖండ భూమి)**




బెల్లంపల్లి పట్టణంలోని 29వ వార్డు మెయిన్ బజార్ ఏరియాలో నిత్యం డ్రైనేజీ మురికి నీరు పారుతున్నా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ కాలయాపన చేస్తున్నారు.పుండు ఒక చోట ఉంటే మందు ఒక చోట అనే చందంగా వ్యవహరిస్తున్నారు.డ్రైనేజీ సమస్యపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం తూతూ మంత్రంగా రామగుండం నుండి ఫ్లడ్జర్ జెట్ వాహనం తెప్పించి సిబ్బంది సమయం,అలాగే మున్సిపల్ డబ్బులు వృధా చేయడం తప్పా,ఎటువంటి ప్రయోజనం లేకపోగా డ్రైన్ మురికి నీరు పారే చోట కాకుండా వేరే చోట త్రవ్వకాలు జరిపి డ్రైనేజీ కుండీ పై బిళ్ళలు ప్రక్కన పెట్టి అలాగే వదిలివేయడంతో పొరపాటున ఎవరైనా పిల్లలు లేదా పశువులు పడి ప్రమాదానికి గురైతే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు.డ్రెయిన్ నీరు 365 రోజులు లాహెూటి,నక్షత్ర దుకాణాల ముందు నుండి,ఇటు డబ్బు సెట్ లైన్ నుండి హనుమాన్ బస్తీ వరకు నిత్యం రోడ్డు పై పారుతుండడం వల్ల విష జ్వరాలు వొస్తున్నాయన్నారు.మున్సిపల్ అధికారులకు ఆదాయం పట్ల ఉన్న శ్రద్ధ పారిశుధ్యం పైన లేదన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు...

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం వెదిరేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

రావులపాలెం **(అఖండ భూమి)**





రావులపాలెం మండలం వెదిరేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ మారే సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ118వ జయంతిని పురస్కరించుకుని అయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో ఉపాధ్యాయు వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఉపాధ్యాయులు వెలిగే కొవ్వొత్తి లాంటివారని ఎంతోమందిని వెలిగించే సామర్థ్యం ఉపాధ్యాయులకు ఉందని కమిటీ చైర్మన్ మారే సుబ్బాయమ్మ అన్నారు. రాధాకృష్ణన్ ఉపాధ్యాయు వృత్తికే వన్నె తెచ్చారని అయన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. రాజు, పేద, కుల, మత బేధం చూపించకుండా అందరిని సమానంగా చూసేది గురువేనని,గొప్ప గొప్ప మేధావులను ప్రపంచానికి అందించేది గురువులే అని, పిల్లలు గురువులు పట్ల గౌరవం కలిగి ఉండాలని అన్నారు. అనంతరం చైర్మన్ ఉపాధ్యాయులకు సాలువా కప్పి ఘనంగా సత్కరించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.